జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 19 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 327 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు : సూర్యోదయం: 5:27 । సూర్యాస్తమయం: 6:30, చంద్రోదయం : 9:35 , చంద్రాస్తమయం: 10:33 , పంచాంగం : - తిథి: శుద్ధ పంచమి రా. 10:18 వరకు, తర్వాత శుద్ధ షష్ఠి, నక్షత్రం: ఆశ్లేష మ. 3:34 వరకు, తర్వాత మఖ, యోగం: హర్షణం రా. 8:32 వరకు, తర్వాత వజ్రం, కరణం : బవ ఉ. 11:10 వరకు, తర్వాత బాలవ రా. 10:18 వరకు, తర్వాత కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వనమహోత్సవంలో పచ్చని అడుగులు

## మొక్కలు నాటి సందేశం ఇచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పి





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):**

జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి గట్టొండాపూర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలకు సందేశం అందించారు. మున్సిపల్ చైర్మెన్ గడ్డం అన్యన్య, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్‌లతో కలిసి అధికారులు మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచితేనే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారులు, శ్యామ్, పశు సంవర్ధక శాఖ అధికారి సదానందం, డి ఆర్ఓ

# అలియాబాద్ మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు

### నిబంధనలు గాలికొదిలేసి వాణిజ్య సముదాయాల నిర్మాణం

### దాబాలు, ఫుడ్ కోర్టుల పేరిట దోపిడీ.. భారీగా ప్రభుత్వ ఖజానాకు గండి

### మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం





**శామీర్ పేట్, జూన్ 17, (ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమార్కుల ఆగడాలు మిన్నంటుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలో నిత్యం వేలాది వాహనాలతో బిజీగా ఉండే రాజీవ్ రహదారి,ముఖ్యంగా మజీద్ పూర్ తందూరి రెస్టారెంట్ కు ఎదురుగా, అలియాబాద్ చౌరస్తా నుండీ శామీర్ పేట్ వైపు వెళ్లే దారిలో,మరియు తుర్కపల్లి లోని ఏ1 దాబా పేరుతో రాజీవ్ రహదారిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రభుత్వ భూములను, రహదారి నిబంధనలను నిలువునా ముంచుతూ కొందరు అక్రమార్కులు లాభార్జనే ధ్యేయంగా కోట్లు గడిస్తున్నారు. హైవే గుండా ప్రయాణించే ప్రయాణికు లను ఆకర్షించేలా రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుస్తున్న దాబాలు, ఫుడ్ కోర్టుల వెనుక భారీ అక్రమ దందా నడుస్తోంది. హైవే నిబంధనల ప్రకారం రహదారికి ఇరువైపులా నిర్దిష్ట దూరం పాటించాల్సి ఉండగా, అలియాబాద్ పరిధిలో ఆ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే రాత్రికి రాత్రే భారీ షెడ్లు, వాణిజ్య కాంప్లెక్స్లు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ డాబాలు, ఫుడ్ కోర్టుల వద్ద సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తమ వాహనాలను హైవే పైనే నిలుపుతున్నారు. దీనివల్ల నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ జామ్లు ఏర్పడడమే కాకుండా, రాత్రి సమయాల్లో ఘోర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు, కమర్షియల్ టాక్సు పైసా కూడా చెల్లించ కుండా ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల ఆదాయాన్ని గండి కొడుతున్నారు. సాధారణ ప్రజలు సొంతంగా చిన్న ఇల్లు నిర్మించాలంటే వంద నిబంధనలు చెప్పి వేధించే మున్సిపల్ అధికారులు, హైవే పక్కన కళ్ల ముందే వెలుస్తున్న భారీ అక్రమ కట్టడాల వైపు ఎందుకు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలపై స్థానికులు పలుమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారులు మొద్దునిద్ర నటిస్తున్నారనే విమర్శలు వ్యక్త మవుతున్నాయి. అక్రమార్కులతో కొంతమంది టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు చేతులు కలిపారని, ముడుపుల పంపిణీ సక్రమంగా జరుగుతుండడం వల్లే నోటీ సులు ఇవ్వడానికి కూడా వెనకాడుతున్నారని స్థాని కులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతూ, ప్రయాణికుల భద్రతను గాలికొదిలేసిన అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. ఉన్నత స్థాయి కమిటీతో సమగ్ర విచారణ జరిపించి, ఈ అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమార్కులకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరుస్తున్న లంచగొండి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఘనంగా సన్మానం

**బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డిని ఘనంగా సన్మానించిన( జేఎంఎస్) మార్కెట్ కమిటీ జూనియర్ సుప్రవైజర్ నవనీత కుటుంబ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.



# ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలి...

### బూత్ లెవెల్ ఏజెంట్లను రాజకీయ పార్టీలు నిర్మించుకోవాలి

### ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వై శ్రీనివాస్ రెడ్డి

### సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు



**ఇబ్రహీంపట్నం జూన్ 18 ప్రజాజ్యోతి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో, ఎన్నికల నమోదు అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో వై. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫాం, మ్యాపింగ్ మరియు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను, తదితర అంశాలపై వివరంగా చర్చించారు. అదేవిధంగా, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, వారి ద్వారా ఓటరు జాబితా పరిశీలనలో సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఇఆర్వో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ యొక్క సమావేశంలో తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేయగా, వాటిని నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపాలిటీలో డిఈ కుర్చీ ఖాళీ

### స్తంభించిన పాలన వ్యవస్థ

### వెంటనే నూతన డిఈని నియమించాలి

### బిఆర్ఎస్ నాయకుడు సంతోష్ గౌడ్



**తాండూరు జూన్ 18 ప్రజా జ్యోతి**

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాలిటీలో విధులు నిర్వ హించిన డిఈ గత పదిహేను రోజుల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆ కుర్చీ ఖాళీగా ఉంది. దీంతో మున్సిపల్ లో జరగవలసిన పలు అభి వృద్ధి పనులతో పాటు పలు కార్యక్రమాలు స్తంభించిపోయా యని బిఆర్ఎస్ నాయకుడు సంతోష్ గౌడ్ ఆందోళన వ్యక్తపరిచారు. పట్టణ ప్రజలకు అందాల్సిన మున్సిపల్ సేవలు నిలిచి పోవడంతో పాటు పట్టణ అభివృద్ధి పనులు కూడ నిలిచి పోయాయని చెప్పారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే నూతన డిఈ ని నియమించి మున్సిపల్ పరిపాలనకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ ఇండ్లు

-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న
-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో గురువారం మెతుకు పెంటమ్మ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈసందర్భంలోఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కళను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సీఎంరేవంత్ రెడ్డి ఎమ్మెల్యేబుయ్యానిమనోహర్ రెడ్డికీఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శాంతు, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేసిన

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**యాలాల్ జూన్ 18) ప్రజా జ్యోతి** యాలాల్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం చేపట్టనున్న కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) భూమి పూజ నిర్వహించారు.స్థానిక నాయ కులు, శివాజీ అభిమానులు, గ్రామ స్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని అన్నారు.యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ఠాపన ద్వారా భావితరాలకు ఆయన గొప్ప చరిత్ర, త్యాగాలు తెలియజేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక సంఘాల ప్రతినిధులు,యువకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ జరగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు యాలాల సర్పంచ్ శివయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**యాలాల్, జూన్ 18: ప్రజా జ్యోతి** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) గురువారం యాలాల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా యాలాల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో యాలాల్ మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.46,05,336 విలువైన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ పట్లోళ్ల నర్సిములు సర్పంచ్ శివయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్, హన్మంత్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం: పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్




**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు చేపట్టాల్సిన పనులు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొని పట్టణానికి సంబంధించిన వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజా సంక్షేమం అలాగే పట్టణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రజిత వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ కే.మల్లేష్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మాతృక శక్తి శ్రీమంతం కానుక కిట్ల పంపిణీ

గ్రామీణ గర్భిణీ స్త్రీలకు అవసరమైన సేవలు అందించేందుకు ఫౌండేషన్ చేయూత
కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి యాదవ్





**యాలాల :(జూన్ 08) ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని రాస్నం గ్రామాలలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు "మాతృక శక్తి శ్రీమంతం కానుక" కిట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల విజయలక్ష్మి స్వయంగా ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని గర్భిణీ మహిళలకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కావలి సురేఖమధు,మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు ఇలాంటి శ్రీమంతం కార్యక్రమం జరగలేదని, కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఈ విధంగా సహాయం అందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం గర్భిణీ మహిళల్లో సంతోషాన్ని నింపిందని తెలిపారు.ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు చీరలు,గాజులు,పోషకాహార వస్తువులు అవసరమైన ఇతర సామగ్రిని అందించడం ద్వారా వారికి అండగా నిలవడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. సమాజంలో ఆడపిల్ల పెళ్లి తర్వాత జరిగే శ్రీమంతం ఒక ప్రత్యేకమైన పండుగ అని, మాతృత్వ సమయంలో మహిళలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం రాస్నం సర్పంచ్ కావలి సురేఖ మాజీ జిల్లా కోషన్స్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, దిలీప్ కుమార్,క్రాంతి అనిల్ కుమార్ గౌడ్,జగదీష్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడి... అమ్మ ఒడి

**ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వం బడులు**







**ధారూర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ బడి అమ్మ ఒడిలాంటిదని సర్పంచ్ నస్కంటి మాధవి అన్నారు. గురువారం మండలం పరిధిలోని మోమిన్ కలాన్ ప్రాథమిక పాఠశాలలో నూతనగా చేర్చిన విద్యార్థులకు ఆమె అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన నోట్ పాఠ్యపుస్తకాల ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రైవేటులకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో వసతులతో పాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఏ.ఏ.పి.సి చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశ్విని, ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మల్లేశం, కుమార్, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే ది మాస్టర్ మైండ్ లక్ష్యం

ది మాస్టర్ మైండ్ పాఠశాలను ప్రారంభించిన కౌన్సిలర్ స్వరూప మల్లేశం



**తాండూరు జూన్ 18 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారు అంతారం రోడ్డు మార్గంలో నూతన అంగులాలతో రూపుదిద్దుకున్న ది మాస్టర్ మైండ్ పాఠశాలను తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ స్వరూప మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక హెడ్ మాస్టర్ పూజ ఏర్పాటు చేసిన సరస్వతి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తాండూరు పట్టణంలోనే అత్యంత క్రమశిక్షణ కలిగిన పాఠశాలగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ది మాస్టర్ మైండ్ పాఠశాలను 2026 -2027 విద్యా సంవత్సరానికి గాను ప్రారంభించడం శు భసూచికమన్నారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరణతో రూపొందించుకున్న ఈ పాఠశాల అత్యాధునిక అంగులాలతో రూపుదిద్దుకుందని చెప్పారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే ది మాస్టర్ మైండ్ పాఠశాల లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు మల్లేశం, రవీందర్, రవి తేజ,అంబరీష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకలి పల్లి శేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 18 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామంలో శ్రీనివాస్ శర్మ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాకల్ పల్లి శేఖర్.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవాడికి సొంతింటి కల మన ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని,గత ప్రభుత్వాలు పేదవాళ్ల గురించి ఆలోచించడం మర్చిపోయి వాళ్ళ యొక్క సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యతమిచ్చిన సందర్భంలో మన ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో అడుగులు వేయడానికి మన ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది.అంతేకాకుండా మన పరిగి ప్రాంతంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు గ్రామల్లో సిసి రోడ్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగడానికి మన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్ ఇందిరా,ఏఎంసి చైర్మన్ రాంమోహన్ శర్మ,మండల మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్,గ్రామ నాయకులు గుండ్య,మండల ప్రధాన కార్యదర్శిగా దామోదర్ రెడ్డి,మండలంలోని వివిదా,నవీన్ కుమార్ యూత్ అధ్యక్షులు రాము,వర్కింగ్ ప్రెసెంట్. సలీం,ఉప్పసర్పంచ్ గోపాల్ నాయక్,నర్సింహా రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,శివ కుమార్,నారాయణ,రఘు,మని మరియు గ్రామ యువకులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన ఎస్ఐకి ఎమ్మార్పీఎస్ కమిటీ సన్మానం

చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 18 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కొన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన నవపేట్ పోలిస్టేషన్ కీ నూతనంగ సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్సై నరేందర్ కు శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటల చెన్నయ్య, మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోవర్ధన్,కన్మన్ కాల్వ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మొగులయ్య,లింగం, మరియు కొత్తపల్లి జోగు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# పరిగి సీఐ కొండల్‌రెడ్డికి బీఆర్ఎస్ కౌన్సిలర్ల సన్మానం




**పరిగి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణ సీఐ కొండల్‌రెడ్డిని బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, శివనోల్ల భాస్కర్, వార్ల రవీందర్, జాక్ రవికుమార్, మీది గడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి- షాది ముబారక్ చెక్కుల పంపిణీ





-పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఒక వరం లాంటిది

-ఆడపిల్ల భారం కాదు కుటుంబానికి వెలుగునిచ్చే దీపం

-ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి

-బషీరాబాద్ గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతా

-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి
పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివి అని ఆడపిల్ల భారం కాదని కుటుంబానికి వెలుగునిచ్చే దీపమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి వంటిది వారి విద్యా సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని హార్దిక ఇబ్బందులతో వివాహాలు ఆలస్యం కాకుండా పేద కుటుంబాలకు చేయూత నందించేందుకే ప్రభుత్వం ఈ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. పేద





విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం బ్రేక్ఫాస్ట్ పథకంతో నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలనే క్వాలిటీ టీచర్లు ఉన్నారు ఇంగ్లీష్ మీడియం ఉచిత దుస్తులు బూట్లు టై పాఠ్యపుస్తకాలు అన్ని ప్రభుత్వమే అందిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలనే మీ పిల్లలను చేర్పించాలని సూచించారు. బషీరాబాద్ మండలానికి 30 పడకల ఆసుపత్రి జూనియర్ కాలేజ్ లక్ష్మీనారాయణపూర్ నుండి మైల్వార్ వరకు డబుల్ రోడ్డు సున్నం బట్టి నుండి రైల్వే గేట్ వరకు ఆ ప్రాంతంలో రోడ్ల విస్తారన్నకు అక్కడున్న ఎస్సీ ఎస్టీ వల్ల ఇండ్లు తొలగించి రోడ్డు విస్తరణకు బషీరాబాద్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, అజయ్ ప్రసాద్ ను అభినందిస్తున్నానని అన్నారు. బషీరాబాద్ గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుంచి తనని అన్నారు. ఆ ప్రాంతంలో ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ స్థలంలో వారికి ఇండ్లు నిర్మించడానికి అవకాశం ఇస్తామని పేర్కొన్నారు. అర్హులైనప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని ఆయన సూచించారు ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తాసిల్దార్ షాహిద బేగం, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మాణిక్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, రాము నాయక్, సర్పంచ్ శాంతి బాయ్, శానప్ప, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, మునీర్, పవన్ ఠాకూర్, దన్ సింగ్, ఆర్ఐ సుధా, తాసిల్దార్ సిబ్బంది, నరసమ్మ, అంజలయ్య, గోవింద్, మునియప్ప,బుగ్గప్ప, అశోక్, రాములు వెంకటయ్య,వివిధ గ్రామాలనుంచి వచ్చిన సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు, కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత

వ్యక్తిగత విజయంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా పిల్లలు ఎదగాలి

శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** నేటి సమాజంలో పాశ్చాత్య దేశాల సంప్రదాయాల వైపు చూస్తున్న వేళ, చిన్నారులకు ఆధ్యాత్మికతవైపు అడుగులు వేసేలా ప్రయత్నం చేస్తున్న జంగాల రాజేష్ నవ్య దంపతుల కుమార్తె శాస్త్ర మహీ చిన్న వయసు నుండే భక్తి మార్గంలోకి వెళుతున్నచిన్నారికి అందరూ అభినందనలు తెలుపుతున్నారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను కనబరిచిన నాలుగేళ్ల బాలిక అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇటీవల ఆన్లైన్లో హనుమాన్ చాలీసా పోటీ పెట్టగా హనుమంతుడిపై అపార భక్తిని చాటుతూ కేవలం నాలుగు నిమిషాలలోనే చాలీసాను ఎలాంటి తడబాటు లేకుండా పూర్తి హనుమాన్ చాలీసాను అనర్గళంగా పారాయణం చేసి ప్రశంసలు అందుకుంది. వివిధ రంగాలలో చదువులో, ఆటల్లో, నాట్యంలో ప్రావిణ్యం పొందిన చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత నగదు రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలలోని సహజ ప్రతిభను వెలికితీయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతిభను




ప్రదర్శించే అవకాశం కల్పించాలని అన్నారు. కష్టపడితే ఏదైనా సాధ్యమని, విజయానికి పట్టుదలే పునాది అని, పిల్లలు సమాజంలో ఎంత ఎదిగితే అంత తల్లితండ్రులు సంతోషిస్తారని పిల్లలు కూడా సమాజంలో గౌరవం పొందుతారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని చిన్నారి శాస్త్ర మహీని స్వయంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 21వ తేదీన శంషాబాద్‌లో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి





జిహెచ్ఎంసి 119వ డివిజన్ కొత్వాల్ గూడ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్

కేటీఆర్ సభపై డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ శంషాబాద్ లో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం

**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** 21వ తేదీన శంషాబాద్ లోని జెడి కన్వెన్షన్ లో జరగబోయే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జిహెచ్ఎంసి 119వ డివిజన్ కొత్వాల్ గూడ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా గ్రేట్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ 119వ డివిజన్ కొత్వాల్ గూడ పరిధిలోని జెడి కన్వెన్షన్ లో ఎస్ఐఆర్ పై నిర్వహిస్తున్న సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వస్తున్న సందర్భంగా గురువారం కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదలైన సందర్భంగా దానిపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించేందుకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తుండడంతో డివిజన్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. సమావేశంలో కేటీఆర్ చెప్పే విషయాలను పార్టీ నాయకులు శ్రద్ధగా విని ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్క ఓటును తొలగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ ముదిరాజ్, నరేందర్, రాచమల్ల జయసింహ, పరంధాములు, మురళి గౌడ్, కార్తీక్, రమేష్ రాథోడ్, ప్రవీణ్ గౌడ్, పవిత్ర సాగర్, శివగౌడ్, పెట్రోల్ సాయి, దీపక్ గౌడ్, అరుణ్, కిట్టు, రాచమల్ల రమేష్, విజయ్ గౌడ్, సతీష్ యాదవ్, అరవింద్, రోహిత్, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య

పిల్లలను సర్కార్ బడికే పంపండి

సర్పంచ్ ఉలెందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్



ధారూర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి ): ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలను సర్కార్ బడికే పంపించాలని సర్పంచ్ ఉలెందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండలం పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అక్షరాభాస్యం కార్యక్రమాన్ని నిర్వహించి నాలుగవ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. మీమీ పిల్లలను సర్కార్ బడికి పంపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భారం కాకూడదనే కళ్యాణ లక్ష్మి పథకం

-గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు జూన్ 18 ప్రజా జ్యోతి :-** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆడపడుచుల వివాహానికి కానుకగా అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులు తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి చెందిన ఎన్కేపల్లి కళావతి భర్త వెంకటయ్య గౌడ్ ల కూతురు నవనీత, అలాగే అదే గ్రామానికి చెందిన కందనెల్లి వెంకటమ్మ భర్త శామప్ప ల కూతురు లక్ష్మి లకు స్థానిక సర్పంచు ప్రవీణ్ కుమార్ గౌడ్ సమక్షంలో చెక్కులను అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచుల వివాహానికి తల్లిదండ్రులకు భారం కాకూడదనె కళ్యాణ లక్ష్మి షాదు ముబారక్ పథకం ద్వారా అందించే రూ 1లక్ష 116 రూపాయలు చొప్పున ఒక్కో లబ్ధిదారుడికి నగదు రూపంలో అందించడం శుభసూచికమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ ను పరామార్శించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మాజీ సర్పంచ్ ప్రియాంక శ్రావణి? ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గురువారం వారి నివాసం పెల్లి పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం బైక్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో శ్రావణ్ తలకు తీవ్ర గాయం అయింది అనంతరం వైద్యులు సూచన మేరకు శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నా రు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్ రెడ్డి శ్రావణి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వారి వెంట సర్పంచ్ వెంకటేశ్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, యువ నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పత్తి సత్యనారాయణ

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ



**చేవెళ్ల, జూన్ 18 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి సత్యనారాయణ నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు చేవెళ్ల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. “అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తా. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తా. నాయకులు, కార్యకర్తల సహకారంతో చేవెళ్లలో పార్టీని ముందుకు తీసుకెళ్తా” అని పేర్కొన్నారు. పత్తి సత్యనారాయణ నియామకంపై పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పార్టీ మరింత ముందుకు దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# అనంద్ నగర్ లో ఘనంగా మౌని రాజశేఖర్ కలెక్షన్స్ ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 18 (ప్రజాజ్యోతి)** ఆనంద్ నగర్ లోని మోర్ సూపర్ మార్కెట్ పక్కన బద్దం ధనుంజయ్ కాంప్లెక్స్ మూడో ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'మౌని రాజశేఖర్ కలెక్షన్స్' గురువారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు మాదిరెడ్డి మౌనిక రాజశేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులు, కస్టమర్లతో కలిసి ఈ నూతన వస్త్ర దుకాణాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ స్టోర్ లో ట్రెండింగ్ ప్యాటర్న్ తో పాటు ప్రీమియం క్వాలిటీ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్లకు భారీ ఆఫర్లను ప్రకటించారు. ముందుగా బిల్ చేసే 2500 మంది కస్టమర్లకు రూ.500 పైబడి విలువైన చీరను తమ స్టోర్ తరఫున ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు మౌని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవ స్పెషల్ ఆఫర్ కింద రూ.1090 విలువైన మైసూర్ సిల్క్ చీరను రూ.990 కే అందిస్తున్నారు. వీటితో పాటు రూ.280 నుంచి చీరలు ప్రారంభమవుతాయని, రూ.1500లకు ఒక చీర కొంటే మరొకటి ఉచితంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ లెహెంగా అయినా రూ.699 కే లభిస్తుందని, రూ.999 లకు మూడు టూ పీస్ ఫ్రాక్స్, అలాగే రూ.1000 కి రెండు త్రీ పీస్ కాటన్ సెట్లు ఇస్తున్నట్లు వివరించారు. రూ.1300 పైబడి విలువ చేసే కలంకారీ త్రీ పీస్ సెట్ ను రూ.975 కే అందిస్తున్నామని, టూ పీస్ సెట్లు రూ.460 నుంచి ప్రారంభమవుతున్నాయని తెలిపారు. స్టాక్ ఉన్నంత వరకు కొన్ని ప్రత్యేకమైన చీరలను కేవలం రూ.499 కే విక్రయిస్తున్నామని వెల్లడించారు. మొదట ఈ ఆఫర్లను కేవలం నాలుగు రోజుల కోసమే ప్రకటించినప్పటికీ, మహిళలు అధిక సంఖ్యలో కిక్కిరిసి





వస్తుండడంతో కస్టమర్ల కోరిక మేరకు ఈ ఆఫర్లను మరో నాలుగు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు నిర్వాహకులు మాదిరెడ్డి మౌనిక రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరూ తమ స్టోర్ ను సందర్శించి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8309511495 నంబర్ ను సంప్రదించవచ్చు.

# సాగర్ హైవే పై డివైడర్ సేఫ్టీ రైలింగ్‌లు, స్వీపింగ్ మిషన్ల ఏర్పాటుకు జోనల్ కమిషనర్ చంద్రకళ సానుకూలం

**జిహెచ్ఎంసి 53,56 డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 18 (ప్రజాజ్యోతి)** శంషాబాద్ జోన్ పరిధిలోని పలు పౌర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ కు గురువారం బీజేపీ వినతి పత్రం అందజేశారు.జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జోనల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి ఆయా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా సాగర్ రహదారిలోని బి.ఎన్. రెడ్డి నగర్ నుండి బొంగులూరు వరకు గల హైవేపై రోడ్ డివైడర్లకు సేఫ్టీ రైలింగ్‌లు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు రోడ్డు దాటే క్రమంలో వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని తరచూ ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని వివరించారు.ప్రజల భద్రత దృష్ట్యా హైవే డివైడర్లకు సేఫ్టీ రైలింగ్‌లు ఏర్పాటు చేయడం అత్యవసరమని, దీనివల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమస్యను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని కోరారు.అలాగే గతంలో మున్సిపల్‌కు ఏర్పాటు చేసిన స్వీపింగ్ మిషన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. స్వీపింగ్ మిషన్ల ద్వారా ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లను నిరంతరం శుభ్రం చేయడంతో పాటు డివిజన్లలో పేరుకుపోయిన చెత్త సమస్యను పరిష్కరించాలని కోరారు.



పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని,ఈ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు.బీజేపీ నాయకులు చేసిన వినతిపై జోనల్ కమిషనర్ చంద్రకళ సానుకూలంగా స్పందించారు.సంబంధిత అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండా కృష్ణ, సురేష్ నందగిరి, ఏలేటి శేఖర్ రెడ్డి, సాయి, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్వయం సహాయక సంఘాల గ్రూపుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్ ఛానల్ కార్యాలయంలో పిఓలు,సిఓలుతో సమీక్ష సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** కొత్త స్వయం సహాయక సంఘాల గ్రూపుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లతో గురువారం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వేగవంతం చేయడం, బ్యాంకు లింకేజీల పురోగతి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ,అభివృద్ధి, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అమలుపై విస్తృతంగా చర్చించారు. కొత్త స్వయం సహాయక సంఘాల గ్రూపుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టించాలని, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బ్యాంకు లింకేజీలను మరింతగా మెరుగుపరచాలన్నారు. ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ల కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్‌లో డ్రైనేజీ నీరు పొంగిపొర్లడంతో ఇబ్బందులు పడుతున్న స్థానిక కాలనీవాసులు

**సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజ్ సమస్య ఏర్పడి కొన్ని మ్యాన్ హోల్స్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన వెంకటేష్ గౌడ్ ఆయా కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ జలమండలి



అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజ్ నీరు రోడ్డు మీద పొంగుతున్న సమస్యను వెంటనే డ్రైనేజ్ లైన్స్ శుభ్రం చేసి తాత్కాలికంగా పరిష్కరించాలని కోరారు. చాలీస్ మకాన్ డ్రైనేజ్ శాశ్వత పరిష్కారంగా ఇంతకుముందే నూతన డ్రైనేజ్ లైన్ నిర్మాణం కొరకు అర్జి పెట్టడం జరిగిందని, విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజ్ లైన్ ను మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి హెచ్.భాస్కర్, యాదగిరి, ఖలీమ్, మహేష్, యాస్మిన్, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**పాల్గొన్న మండలంలోని 28 గ్రామ సంఘాల అధ్యక్షులు,వివోఎలు**



**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ పై శంషాబాద్ ఎపిఎం కొండయ్య గురువారం శంషాబాద్ మహిళా సమాఖ్య భవనంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలోని 28 గ్రామ సంఘాల నుండి వివోఏలు,గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సభ్యురాలి వ్యక్తిగత కల, కుటుంబ కల, సంఘం కల, గ్రామ అభివృద్ధికి సంబంధించిన కలలను లక్ష్యాలుగా నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవడం గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఈ లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాల్సిన అవసరాన్ని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అయిన అడిషనల్ డిఆర్డిఓ,డిపిఎం- ఐబి లు హాజరై దిశా నిర్దేశం చేశారు. అలాగే ఎపిఎంలి, సిసిలు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ రిసోర్స్ పర్సన్స్ ప్రమీల, ఉషారాణి నిర్వహించి, పాల్గొన్న వారికి సమగ్ర శిక్షణ అందించారు.

## పేదల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక

**- అర్హులందరికీ సొంతింటి కల సాకారం చేస్తాం**

**- ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన 8వ వార్డులో ఎం. రాజేందర్, బి. మణెమ్మలు నూతనంగా నిర్మించుకున్న



ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఎమ్మెల్యే యాదయ్య , మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతన గృహ యజమానులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు నడిమొల్ల శంకర్, మద్దెల చింటూ, జి. రవీందర్, బ్యాగరి విజయ్, కరుణాకర్ రెడ్డి, ఎర్ర గోపాల్, అబ్దుల్ గనీ, బూర్ల మహేష్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరుకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి

డిపో మేనేజర్ కు సర్పంచ్ దయానంద్ గుప్త వినతి.

అదనపు సర్వీసును పెంచేందుకు అంగీకరించిన మేనేజర్.

కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, గ్రామస్తులు.



**కొత్తూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం, గూడూరు గ్రామానికి అదనంగా బస్సు సర్వీసును పెంచాలని కోరుతూ స్థానిక సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ బస్సు డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు. ఇదివరకు గ్రామానికి ఆరు ట్రిప్పులు బస్సు నడుపుతున్నప్పటికీ ప్రజలకు సరైన సౌకర్యం లభించకపోవడంతో అదనంగా మరో రెండు ట్రిప్పులు నడపాలని వినతి పత్రంలో కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి శంషాబాద్ నుండి అదనంగా మరో రెండు ట్రిప్పులు బస్సు సర్వీసును పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆయనతోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డు సభ్యులు దేవేందర్, లక్ష్మి చంద్రయ్య, శివ ప్రసాద్ చారి, అరవింద్ గౌడ్, శ్రీదేవి దయానంద్, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడికి నివాళి

–యెల్ల శ్రీనివాస్‌కు ఎన్ఆర్ఐ పాలసీ ద్వారా రూ.5 లక్షలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా చెందుర్తి మండలం కట్టలింగంపేట్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు, తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సభ్యుడు యెల్ల శ్రీనివాస్ రుద్రంగి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో దుబాయ్‌లో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. సభ్యులు పూలమాలలు వేసి, 5 నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఆర్ఐ పాలసీని వెంటనే అమలు చేసి, శ్రీనివాస్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. నివాళుల కార్యక్రమంలో జీడబ్ల్యూఏసీ గల్ఫ్ వింగ్ అధ్యక్షులు రవి కటుకం, సంఘం అధ్యక్షులు తోకల శంకర్, ఉపాధ్యక్షులు బింగి రాజు, ప్రధాన కార్యదర్శి పల్లికొండ గంగనర్సయ్యతో పాటు పుట్టి రాజు, బింగి నరసయ్య, ఉట్నూర్ నర్సయ్య, ఇల్లుటపు నరేష్, మేడి రమేష్, పల్లికొండ అనిల్, జుంబర్తి నరేష్, జుంబర్తి తిరుపతి, కల్లెడ మహేష్, కొంద్రా నారాయణ, బింగి పోచన్న, బింగి పవన్, మేడి సుధాకర్, కునరపు రాకేష్ తదితరులు పాల్గొని అశ్రు నివాళులు అర్పించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై శిక్షణ కార్యక్రమం

**బీఎల్ఓలు, బీఎల్ఏలకు మార్గదర్శకాలు అందించిన ఆర్డీవో పార్థసారథి రెడ్డి**





**మొయినాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మొయినాబాద్ ప్రధాన కేంద్రంలోని రైతు వేదికలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్వైజర్లు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ అసిస్టెంట్లు (బీఎల్ఏలు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీవో కె. పార్థసింహ రెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామా మార్పులు, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పేర్ల నమోదు వంటి అంశాలపై వివరించారు. మాస్టర్ ట్రైనర్లు బీఎల్ఓలు, బీఎల్ఏలకు దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలుపై శిక్షణ ఇచ్చారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్డీవో పార్థసింహ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల శాఖ అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దం నర్సింహ యాదవ్





**బోయిన్ పల్లి, జూన్ 18.(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాగం శంకర్ యాదవ్ సోదరుని వివాహ ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు అందజేసి, వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం మల్లేష్ యాదవ్ (రాజు యాదవ్) వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కే. సాయిబాబా, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హస్మత్ పేట్‌లో నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్ పల్లి, జూన్ 18.(ప్రజా జ్యోతి):** హస్మత్ పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, జయశంకర్ నగర్‌లో నిర్వహించిన రవి నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులను అభినందించిన ముద్దం నర్సింహ యాదవ్, నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గృహప్రవేశ వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ ఖాన్, కనకరాజ్, ఐలేష్, శ్రీనివాస్, డివిజన్ సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, మాధవరావు యాదవ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై ఆరోపణలు నిరాధారం.. ఎమ్మెల్యే శ్రీగణేష్ వ్యాఖ్యలను ఖండించిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతలు



**బోయిన్ పల్లి, జూన్ 18.(ప్రజా జ్యోతి):** తిరుమలగిరి సర్వే నెంబర్ 157/1 భూ వివాదానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేసిన వ్యాఖ్యలను కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. 2023లో రూ.50 కోట్లు తీసుకుని సీసీఎల్ఏ ద్వారా ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించారన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే అలాంటి చర్యలు జరిగి ఉంటే ఇప్పటికి అక్కడ నిర్మాణాలు పూర్తయ్యేవని ప్రశ్నించారు. తిరుమలగిరి సర్వే నెంబర్ 157/1లో ఉన్న ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పాటు దశలవారీగా ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, రెవెన్యూ యంత్రాంగంపై ఉందని, అలాంటి పరిస్థితుల్లోనే ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రైవేట్ వ్యక్తుల ప్రభావానికి లోనై ప్రభుత్వ భూములను వారికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూ వివాదంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తన వైఖరిని స్పష్టం చేసి, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం చేపట్టే ధర్నాలకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భర్త అదృశ్యం.. ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన



**బోయిన్‌పల్లి, జూన్ 18.(ప్రజా జ్యోతి):** న్యూబోయిన్‌పల్లికి చెందిన జి. బాలయ్య (50) ఇంటి నుంచి వెళ్లిపోయి నెల రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది నుంచి మానసిక అస్వస్థతతో బాధపడుతున్న బాలయ్య, ఈ నెల 19న ఉదయం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ సమాచారం లభించకపోవడంతో భార్య గోవిందు రేణుక ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు క్రైమ్ నం.369/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలయ్య ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# హెచ్ఎస్‌బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్‌కు క్యాప్‌జెమిని మద్దతు



**హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** గచ్చిబౌలి స్టేడియంలో జూన్ 16 నుంచి 28 వరకు జరుగుతున్న హెచ్ఎస్‌బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్(ఆర్‌పీఎల్) 2026 రెండో సీజన్‌కు క్యాప్‌జెమిని అధికారిక పరివర్తన భాగస్వామిగా మద్దతు అందిస్తోంది. ఈ సీజన్‌లో తొలిసారిగా మహిళల విభాగాన్ని ప్రవేశపెట్టడం విశేషం. పురుషుల విభాగంలో ఢిల్లీ రెడ్జ్, హైదరాబాద్ హీరోస్, కోల్‌కతా బంగా టైగర్స్, చెన్నై బుల్స్, ముంబై డ్రీమర్స్, బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్ జట్లు పోటీపడుతుండగా, మహిళల విభాగంలో చెన్నై బుల్స్, ఢిల్లీ రెడ్జ్, ముంబై డ్రీమర్స్, కోల్‌కతా బంగా టైగర్స్ జట్లు పాల్గొంటున్నాయి. 2028 వరకు ఆర్‌పీఎల్‌కు అధికారిక పరివర్తన భాగస్వామిగా కొనసాగనున్న క్యాప్‌జెమిని, ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్(ఐఆర్ఎఫ్‌యూ)తో కలిసి రగ్బీ అభివృద్ధి, క్షేత్రస్థాయి భాగస్వామ్యం, ఆటగాళ్ల ప్రోత్సాహం, మహిళల రగ్బీ పురోగతిపై దృష్టి సారిస్తోంది. హైదరాబాద్‌లో లీగ్ నిర్వహణ నగర క్రీడా మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, అభివృద్ధి చెందుతున్న క్రీడా వాతావరణానికి నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# మొక్కలు పెంచడం, పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

---రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మండలం మల్కారంలో వన మహోత్సవం- 2026

ఫారెస్ట్ అధికారులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** మొక్కలు పెంచడం, పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవం- 2026 కార్యక్రమాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామంలోని ఫారెస్ట్ భూములలో అటవీ శాఖ అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి గ్రామము నుండి పట్టణం దాకా మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా పడి పంటలు మంచిగా పండుతాయి అన్నారు. అంతే కాకుండా పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.పచ్చదనం పెంపొందించడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి సామాజిక గుర్తు చేశారు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని ఆరోగ్యకరమైన వాతావరణము అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని కంటికి రెప్పలా సంరక్షించుకోవలసిన బాధ్యత గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజల పైన కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీ ఓ రమేష్ గౌడ్ సర్పంచులు బిక్షపతి రెడ్డి, గడ్డం శేఖర్ యాదవ్, రాంగోపాల్, బిక్షపతి,నాయకులు కొత్త యాదగిరిరెడ్డి, దండు ఇస్తారి, రమేష్ యాదవ్, మహేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్ యాదవ్,శ్రీనివాస్, నీళ్ల శ్రీధర్ గౌడ్,శివాజీ, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 500 మంది విద్యార్థులకు తాగునీటి కష్టాలు.. .

.జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలకు ట్యాంకర్ పంపించాలని వినతి

.గన్‌బజార్ రసూల్‌పురా వార్డు-2లో సమస్యపై అధికారులకు వినతి



**సికింద్రాబాద్, జూన్ 18. (ప్రజా జ్యోతి) :** గన్‌బజార్ రసూల్‌పురా వార్డు-2లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్‌పీహెచ్ఎస్)లో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్ కుమార్ సమాచారం మేరకు పాఠశాలను సందర్శించిన నాయకులు పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న బోర్‌వెల్ ఎండిపోవడంతో సుమారు 500 మంది విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వెంటనే కంటోన్మెంట్ వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్‌ను కలిసి సమస్యను వివరించి, పాఠశాలకు ప్రత్యామ్నాయంగా ఒక రోజు విడిచి ఒక రోజు నీటి ట్యాంకర్‌ను పంపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవల్లపల్లి శ్రీనివాస్, శ్యామ్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 303 కోట్లతో నవ కంటోన్మెంట్ నిర్మాణం.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన





**బోయిన్ పల్లి, జూన్ 18. (ప్రజా జ్యోతి):** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు సమకూరిన రూ.303 కోట్ల నిధులతో చేపట్టనున్న నాలాలు, డ్రైనేజీల పునరుద్ధరణ పనులను ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులను ఆదేశించారు. గురువారం హెచ్ఎమ్డబ్ల్యూఎస్, కంటోన్మెంట్ బోర్డు అధికారులతో కలిసి ఆయన పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. వార్డు-6 పరిధిలోని సీతారామపురం, మర్రి రాంరెడ్డి కాలనీ, హర్షవర్ధన్ కాలనీ, స్నేహ కాలనీ, భారత్ ఎవెన్యూ, వార్డు-3లోని అన్నానగర్, వార్డు-2లోని రసూల్‌పుర, కట్టకింది బస్తీలలో స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, సూచనలు, సలహాలను స్వీకరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నవ కంటోన్మెంట్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో లభించిన నిధులు కేంద్రానికి వెళ్లకుండా కేవలం కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికే వినియోగించేలా చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతోనే కంటోన్మెంట్ చరిత్రలో తొలిసారిగా ఇంత భారీ మొత్తంలో నిధులు సమకూరాయని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు శ్రీనివాసులు, రవి, కంటోన్మెంట్ అధికారులు ఉమాశంకర్, దినేష్, బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్‌తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో నెలకొన్న అక్రమాలు







**ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ రిజర్వేషన్ల ఉల్లంఘన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,,ఉప్పల్, జూన్ 18,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి గారు మరియు ఎక్స్ ఎంబీసీ చైర్మన్ బిజెపి అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి నాంపల్లి ఆఫీసులో ఇంటర్మీడియట్ కాలేజీలలో ఫీజుల గురించి వసతులు గురించి ఇతర సమస్యల మీద ఇంటర్మీడియట్ విద్యా మండలి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని పలు కళాశాలలో ఒకే తరగతిలో చదివే విద్యార్థులు నుండి యాజమాన్యులు వీరసారాలు చేస్తూ ఒక్కో విద్యార్థి దగ్గర ఒక రకమైన ఫీజును వసూలు చేస్తున్నారని ఇది అత్యంత అన్యాయం విద్యా నియమావళికి విరుద్ధంగా ఒక వ్యాపార సంస్థలు చేస్తున్నట్టుగా విద్యార్థులను వేలంపాటలో పెట్టి బేరమాటల్ సిగ్గుచేటు ప్రభుత్వ నిర్ణయించిన ఫీజు స్ట్రక్చర్ కాదని యాజమాన్యాలు తమకు నచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా విచారకరమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత అమానుషమని అన్నారు ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటర్మీడియట్ అడ్మిషన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలి పేద మధ్యతరగతి మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన రిజర్వేషన్లు ప్రైవేట్ కళాశాలలో కాలు రాస్తున్నాయని అన్నారు ఈ విషయం ప్రభుత్వం బోర్డు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి , తినలేరు హనుమంతరావు, వై సత్యనారాయణ రావు ఎనుముల మహేష్ కుమార్ బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ సీనియర్ నాయకులు బేకరీ రవీందర్ రెడ్డి కాటేపల్లి రవీందర్ రెడ్డి గడ్డం సాయికిరణ్ మల్లాపూర్ బిజెపి అధ్యక్షులు గూడూరు శైలేష్ రెడ్డి సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి సందీప్ యాదవ్ విజయ్ కుమార్ యాదగిరి చారి మాధవ శ్రీనివాసరావు మురళి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- 5వ వార్డులో రూ.5 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం



**చేవెళ్ల, జూన్ 18 (ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పల్గుట్ట కందవాడ లోధి 5వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించి స్థానికులకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కుర్వ మల్లేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించండి

- అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి
- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన అంతారం పాలకవర్గం




**చేవెళ్ల జూన్ 18 (ప్రజా జ్యోతి):** అంతారం గ్రామపంచాయతీ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెత్త నిల్వ, నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మార్వోకు గ్రామ పాలకవర్గం సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామపంచాయతీ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ స్థలం చిన్నదిగా ఉండడంతో ప్రతిరోజూ సేకరిస్తున్న చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం సాధ్యం కావడం లేదన్నారు. దీంతో గ్రామ పరిసరాల్లో దుర్వాసన, దోమలు, ఈగల సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పారిశుధ్య సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం విశాలమైన స్థలంలో నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఖాళీ భూమిని గుర్తించి డంపింగ్ యార్డ్ కోసం కేటాయిస్తే ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, చెత్త వేరు చేసే షెడ్లు, కంపోస్టింగ్ యూనిట్ ఏర్పాటు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. స్వచ్ఛ గ్రామ లక్ష్య సాధనకు సహకరించాలని, గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు డంపింగ్ యార్డ్ స్థలాన్ని మంజూరు చేయాలని ఎమ్మార్వోను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు జుట్టు జయమ్మ జుట్టు సుధాకర్ నడికుడే సంజయ్ కుమార్ గౌడ్ గణపురం నరసింహులు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

సిద్దాపూర్ లో శ్రీలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం.
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.






**కొత్తూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండలంలోని సిద్ధపూర్ గ్రామంలో గురువారం ఆయన శ్రీలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి అభిమానాన్ని చురగొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వద్దే బాలయ్య, లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ సున్నాల గణేష్, వడ్డే మహేష్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు

కౌలాలంపూర్ నుండి వచ్చిన ప్రయాణికుడు అరెస్ట్
ప్రయాణికుడి వద్ద 55 లక్షల విలువ చేసి 374 గ్రాముల బంగారం స్వాధీనం
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కస్టమ్స్ అధికారులు

**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి బంగారాన్ని అక్రమ రవాణా చేస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం (ఊఖ-69) విమానంలో కౌలాలంపూర్ నుండి ఓ ప్రయాణికుడు శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నాడు. శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహిస్తున్న కస్టమ్స్ అధికారులకు ఆ ప్రయాణికులపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో అతని లగేజ్ బ్యాగ్ తో పాటు అతని తనిఖీలు నిర్వహించగా అతని వద్ద బంగారం ఉన్నట్లు గుర్తించారు. అదుపులోకి తీసుకొని అతని లగేజీ బ్యాగ్ నుండి 55 లక్షల విలువ చేసే 374 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రయాణికుడిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శంషాబాద్ జోనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వేముల రాఘవేందర్ ఏకగ్రీవ ఎన్నిక.





**రంగారెడ్డి జూన్ 18 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జోనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కాంట్రాక్టర్ వేముల రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సీనియర్ నాయకులు హనుమాన్ సాగర్, సుంకరి సత్తయ్య ల ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. శంషాబాద్ జోన్ పరిధిలోకి వచ్చే నాలుగు ముఖ్యమైన సర్కిళ్లు --- ఆదిబట్ల, బడంగ్‌పేట్, శంషాబాద్, జల్ పల్లి కాంట్రాక్టర్లందరూ ఏకతాటిపైకి వచ్చి, వేముల రాఘవేందర్ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా సమర్థిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేముల రాఘవేందర్ మాట్లాడుతూ "నాపై నమ్మకంతో శంషాబాద్ జోనల్ పరిధిలోని నాలుగు సర్కిళ్ల కాంట్రాక్టర్లు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను అని అన్నారు.అసోసియేషన్ బలోపేతానికి, సభ్యులందరి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణాధికారులు హనుమాన్ సాగర్, సుంకరి సత్తయ్య, ఆదిబట్ల, బడంగ్‌పేట్, శంషాబాద్, జల్పల్లి సర్కిళ్లకు చెందిన వందలాది మంది కాంట్రాక్టర్లు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించకపోతే ధర్నా: బస్తీవాసుల హెచ్చరిక



**బోయిన్‌పల్లి, జూన్ 18.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి అస్మత్‌పేట్ ముస్లిం బస్తీలో బడి మజీదు వెనుక ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగిపొర్లుతూ దుర్వాసన వెదజల్లుతోందని, పలుమార్లు జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని మీడియాకు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ, తాము పూలు, పండ్లు, కూరగాయల విక్రయాలు, చిరు వ్యాపారాలతో జీవనం సాగించే నిరుపేదలమని, తమ వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడంతో పాటు ఆన్‌లైన్ ఫిర్యాదులు ఎలా చేయాలో తెలియదని వాపోయారు. అధికారులు స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే బస్తీవాసులంతా కలిసి ఆందోళన, ధర్నా చేపడతామని హెచ్చరించారు. డ్రైనేజ్ సమస్య పరిశీలిస్తున్న సయ్యద్ ఇజాజ్ బస్తీ వాసులు.

# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త.

కార్మికుడి ఖాతాలో నుండి రూ "1,89,200 మాయం

పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

అపరిచితులతో జాగ్రత్త వహించాలన్న సీఐ నర్సయ్య సూచన.


**కొత్తూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** పొట్ట చేత పట్టుకొని పట్టణానికి వచ్చిన ఓ కార్మికుడి ఖాతాలో నుండి భారీ మొత్తంలో డబ్బులు సైబర్ నేరగాళ్లు ఖాళీ చేశారు. లబోదిబోమంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ సంఘటన కొత్తూరు మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జార్ఖండ్ రాష్ట్రం, రామ్ గడ్ జిల్లాకు చెందిన రమేష్ కేవట్ (34), జీవనోపాధి కోసం గత కొన్ని రోజుల క్రితం కొత్తూరు మండల కేంద్రానికి వలస వచ్చి, నందిగామ శివారులోని పెట్టి లామినేషన్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తూ, కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సత్యలక్ష్మి బాయ్స్ హాస్టల్లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈనెల 6న రాత్రి సమయంలో అతని ఫోన్ స్క్రీన్ పై అప్డేట్ అవుతున్నట్లు కనిపించింది. మరుసటి రోజు 7న మధ్యాహ్నం జైహింద్ అనే గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి పరిచయం చేసుకున్నాడు. ఎల్ఐసి అప్డేట్ చేయాలని మాయమాటలు చెప్పి అతని ద్వారా వ్యక్తిగత వివరాలను సేకరించుకున్నాడు. 7, 8 తేదీలలో విడతలవారిగ అతనికి తెలియకుండానే కార్మికుడి ఖాతాలో నుండి మొత్తం రూ " 1,89, 200 వందలు సైబర్ నేరగాడు తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నాడు గమనించిన బాధితుడు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయించాడు. అనంతరం పోలీసులను ఆశ్రయించి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నర్సయ్య వివరించారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త వహించాలని, ఆన్లైన్ ద్వారా లోన్ లు తీసుకొని, బెట్టింగులు పెట్టి సైబర్ నేరగాళ్ల చేతిలో బలి కాకుండా జాగ్రత్త వహించాలని సిఐ నర్సయ్య ప్రజలకు సూచించారు.

# గంజాయి అక్రమ రవాణాపై మొయినాబాద్ పోలీసుల ఉక్కుపాదం

డాగ్ స్క్వాడ్ సహకారంతో విస్తృత తనిఖీలు

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం







**మొయినాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు మొయినాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ మాదక ద్రవ్యాల వ్యాప్తిపై కఠిన నిఘా కొనసాగిస్తున్నారు. ఈ తనిఖీలు ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డాగ్ స్క్వాడ్ బృందం సహకారంతో హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, చిల్కూర్ ప్రాంతాల్లో నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, నిర్మానుష్య ప్రాంతాలు, ప్రజా రద్దీ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను గుర్తించేందుకు డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగించారు. చట్టవిరుద్ధంగా మాదక ద్రవ్యాల వ్యాపారం నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పోలీసులకు సహకరిస్తే అక్రమ రవాణాదారులపై మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగించి మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు,

# హైదరాబాద్‌లో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రారంభం

**హైదరాబాద్:** న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో తన కొత్త క్యాంపస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు దక్షిణ భారతదేశంలోని విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ ఒ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) , అలాగే సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఆధునిక బీటెక్ ప్రోగ్రామ్‌లకు మరింత చేరువ కల్పిస్తోంది. ఇది ఇప్పటివరకు న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ భాగస్వామ్య విశ్వవిద్యాలయాల్లో అతిపెద్ద క్యాంపస్‌గా నిలుస్తోంది. ఈ ప్రారంభంపై న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి మాట్లాడుతూ, "హైదరాబాద్‌కు సాంకేతికత, ఆశయం మరియు భవిష్యత్తు నిర్మాణంపై ఎప్పటినుంచో బలమైన సంస్కృతి ఉంది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో అడుగుపెట్టడంతో, విద్యార్థులు కేవలం కంప్యూటర్ సైన్స్ మరియు ఎఐని చదవడమే కాకుండా, ప్రారంభం నుంచే ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు మరియు పరిశ్రమలతో ప్రత్యక్ష అనుభవం ద్వారా వాటిని ఆచరణలో పెట్టేలా అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం మా లక్ష్యం అన్నారు.

# వర్షాకాల సన్నద్ధత వాటర్ లాగింగ్ పాయింట్లు ట్రాఫిక్ తో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం

–సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం రమేష్, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్, సీఎంసి కమిషనర్ సృజన






**శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):ల** తెలంగాణ మెట్రోపాలిటన్ ఏరియా అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ లో వర్షాకాల సన్నద్ధత, వాటర్ లాగింగ్ పాయింట్లు ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేశ్, ఐపీఎస్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన, సైబరాబాద్ పరిధిలోని డీసీపీలు,వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో భారత వాతావరణ శాఖ అంచనాలు మరియు హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నగర పరిధిలోని మైనర్, మీడియం,మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జయేష్ రంజన్ సూచించారు.వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి రోడ్లపై బ్రేక్‌డౌన్ అయ్యే వాహనాలను వీలైనంత వేగంగా తొలగించి ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించాలని సూచించారు.ఇందుకోసం ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట్ల డ్రోన్లను వినియోగించి ట్రాఫిక్ పరిస్థితులను పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రజా రవాణా వినియోగాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు.ముఖ్యంగా విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు,ఇతర సంస్థలు స్కూల్ బస్సులు ఇతర సామూహిక రవాణా సదుపాయాలను విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గడం ద్వారా ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.వర్షాకాల అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ, సీఎంసీ, హైడ్రా,ట్రాఫిక్ పోలీసులు,ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ పరిధిలో చేపడుతున్న చర్యలను వివరించగా, వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జయేష్ రంజన్ సూచించారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

- పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ యాదగిరి
- వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు పలు సూచనలు







**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చేవెళ్ల పురపాలక పరిధిలో పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి తెలిపారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులు, రోడ్ల శుభ్రత, మురుగు కాలువల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీలు, మురుగు కాలువల్లో పూడికతీత పనులను వేగవంతం చేసి నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధుల నివారణకు సహకరించాలి వర్షాకాలంలో దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కమిషనర్ కోరారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు మున్సిపాలిటీ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

పురపాలక పరిధిలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం అమల్లో ఉందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పర్యావరణహితమైన గుడ్డ సంచులను ఉపయోగించాలని సూచించారు.

### నీటిని పొదుపుగా వాడాలి

విలువైన తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని కమిషనర్ పేర్కొన్నారు. వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధుల నివారణకు నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో వెస్టర్న్ లేడీస్ అపెరల్ షోరూం ఘనంగా ప్రారంభం.




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 18 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం డి మార్ట్ ఎదురుగా వెస్టర్న్ లేడీస్ అపరాల్ షోరూమ్ ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిగ్ బాస్ ఫేమ్ 'కిర్రాక్ సీత' విచ్చేసి రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె షాప్ అంతా కలియ తిరుగుతూ సందడి చేశారు.ఈ సందర్భంగా కిర్రాక్ సీత మాట్లాడుతూ వనస్థలిపురంలో ఈ 'వెస్టర్న్' స్టోర్ ఓపెనింగ్ కి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ చాలా ట్రెండీగా ఉండే టాప్స్, ఫ్రాక్స్, నైట్ వేర్, జీన్స్ అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న 'కొరియన్ టాప్స్' కలెక్షన్ తనకు బాగా నచ్చిందని, అవి చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.తన సోదరుడు హరి ఈ షోరూం కోసం ఎంతో కష్టపడ్డాడని,అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ అమ్మాయిలంతా తప్పకుండా ఒకసారి ఈ స్టోర్ ని సందర్శించాలని ఆమె కోరారు.షోరూం నిర్వాహకుడు చవాన్ హరిచరణ్ మాట్లాడుతూ వనస్థలిపురం డీ-మార్ట్ కి ఎదురుగా ఈ నూతన 'వెస్టర్న్' బ్రాండ్ షోరూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తమ వద్ద కొరియన్ మోడల్స్ తో పాటు నార్మల్ జీన్స్, టాప్స్, ప్లాజో లాంటి ఎన్నో వెరైటీలు ఉన్నాయన్నారు. తమ వద్ద ప్రత్యేకంగా డిస్కౌంట్లు అని కాకుండా ముందు నుంచే అత్యంత తక్కువ మరియు అందుబాటు ధరలకే నాణ్యమైన దుస్తులను విక్రయిస్తున్నామని స్పష్టం చేశారు. తమ స్టోర్ లో బ్యాగీ జీన్స్, ప్లాజో ప్యాంట్స్, కో-ఆర్డ్ సెట్స్, షార్ట్ అండ్ లాంగ్ ఫ్రాక్స్, వన్ పీస్, స్కిన్ ఫిట్, టీ-షర్ట్స్, స్కర్ట్స్ వంటి అన్నీ రకాల వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. కస్టమర్లు ఒకసారి షోరూంకి విచ్చేసి ధరలు మరియు క్వాలిటీ పరిశీలించాలని ఆయన కోరారు.

# జేబీఐటీ కళాశాల సమీపంలో బైక్ చోరీ

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**మొయినాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన ఈదులకంటి సాయినాథ్ ముదిరాజ్, మోటార్ సైకిల్ చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు బాధితుడు జూన్ 18న మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం, జూన్ 11న ఉదయం సుమారు 11 గంటల సమయంలో సాయినాథ్ తన స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను జేబీఐటీ కళాశాల ఎదురుగా ఉన్న టీ టైమ్ హోటల్ వద్ద తాళం వేసి పార్క్ చేసి విహార యాత్రకు వెళ్లాడు. అనంతరం జూన్ 16న ఉదయం తిరిగి వచ్చిన ఆయన, తాను పార్క్ చేసిన ప్రదేశంలో వాహనం కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు గుర్తుతెలియని వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేసిన బాధితుడు వాహనం కోసం పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద విచారించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదని బాధితుడు పోలీసులకు తెలిపాడు. గుర్తుతెలియని వ్యక్తులు తన మోటార్ సైకిల్‌ను దొంగిలించి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ దృశ్యాలు పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వాహన చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మన ఊరు మన అంగన్వాడి బడిబాట

అంగన్వాడీల సేవలు వినియోగించుకోవాలి

చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీల దోహదం





**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదును మరింత పెంచడానికి అంగన్వాడి కేంద్రాలు అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సూపర్వైజర్ తులసి చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నానక్ నగర్లో మన ఊరు మన అంగన్వాడీలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న సేవల్ని తల్లులకు వివరించారు. రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీలకు పంపించాలని ప్రోత్సహించారు. అంగన్వాడీల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతోపాటు బలవర్ధకమైన పౌష్టికాహారం అందుతుందని చెప్పారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల హెచ్ఎం, టీచర్లు, ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం






- సైబరాబాద్ సీపీ
- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం
- పెండింగ్ కేసుల పరిష్కారం, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు-చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ,పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం,కోర్టు వ్యవహారాల పురోగతి మరియు ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం. రమేశ్, ఐపీఎస్,అధ్యక్షతన సైబరాబాద్ సీపీ ఆఫీసులోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కమిషనరేట్ పరిధిలోని జోనల్ డీసీపీలు,అదనపు డీసీపీలు, క్రైమ్ విభాగాల అధికారులు హాజరయ్యారు. సమావేశంలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు,కోర్టు కేసులు, పీటీ కేసులు,ఈఓడబ్ల్యూ కేసులు,యూఐ కేసులు, కిడ్నాప్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో, అత్యాచారం, హత్య కేసులు,ఇప్పటివరకు ఛేదించని గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సీపీ సమీక్షించారు. తీవ్రమైన నేరాల దర్యాప్తులో వేగం పెంచి, నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు అన్ని వనరులను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత,చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసులను అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జీరో ఎఫ్ఐఆర్ కేసుల నమోదు,ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చిన,బదిలీ చేసిన కేసుల వివరాలను సమీక్షించి, బాధితులకు తక్షణ సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు.డయల్-100 కాల్స్‌కు స్పందన,ఫుట్ పెట్రోలింగ్, క్షేత్రస్థాయి పోలీసింగ్, సీడీవోల విధుల నిర్వహణ,నేర నియంత్రణలో కన్విక్షన్ రేటు పెంపు అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.కేసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కోర్టుల్లో శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పటిష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేషన్, ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, ఆర్థిక నేరాల విచారణ మరియు డిజిటల్ రికార్డుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు.ప్రతి కేసుకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అప్‌డేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డ్రగ్స్ నిర్మూలన చర్యలు, కార్మిక శిబిరాల (లేబర్ క్యాంప్స్) పరిస్థితులు, పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు,లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి ఐటీ కారిడార్, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. సమావేశం ముగింపులో సీపీ డా. ఎం. రమేశ్ మాట్లాడుతూ.. .ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం,మహిళలు,చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి అని సూచించారు.ఈ సమావేశం లో సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి,ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్,ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి,డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్.సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్,ఏడీసీపీలు, ఏసీపీలు,ఎస్ హెచ్ ఓ లు పాల్గొన్నారు.

## అల్వాల్ అంబేద్కర్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రధాని మోదీ పాలనకు 12 ఏళ్ల సందర్భంగా సేవా కార్యక్రమం






**అల్వాల్, జూన్ 18 ప్రజా జ్యోతి** అల్వాల్ లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని పరివర్తనాత్మక పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా అల్వాల్ అంబేద్కర్ నగర్‌లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ మొయి సుజాత ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. జెన్ హాస్పిటల్స్ వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు రక్త పరీక్షలు, రక్తపోటు (బీపీ) పరీక్షలు, షుగర్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొయి సుజాత మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కోసం సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని, ప్రధాని మోదీ సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటేష్, అజయ్ రెడ్డి, మంగేష్, మల్లికార్జున్ గౌడ్, మల్లికార్జున్ యాదవ్, ఉదయ్ ప్రకాష్, కరుణశ్రీ, వర్మ, మాణిక్య రెడ్డి, మారిపి ప్రసన్న, ప్రదీప్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. అలాగే జిన్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రజలకు వైద్య సేవలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుద్యోగులను అణగదొక్కడమే ఇందిరమ్మ ప్రజా పాలననా

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్
- 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే
- బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**కొత్తూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగ యువతను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి,నిరంకుశత్వానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్ అన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా 5000 కాదు- 20వేల ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్ లను ఈరోజు ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఒకే ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 'మెగా నోటిఫికేషన్లు', జాబ్ క్యాలెండర్' అంటూ కోతలు కోసి,నిరుద్యోగ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,నేడు నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతోందని శివ చారి, మేకల రాఘవేందర్ యాదవ్ ధ్వజమెత్తారు.రాష్ట్రంలో 20 వేలకి పైగా పోలీస్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ,కేవలం 5 వేల పోస్టులతో చేతులు దులుపుకోవాలని చూడటం అన్యాయమన్నారు.



## శ్రీనివాస మండపం ప్రాంతంలో అభివృద్ధి పనుల సందడి



**అల్వాల్, జూన్ 18 ప్రజా జ్యోతి** అల్వాల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీనివాస మండపం పరిసరాల్లో రూ.14 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ బెడ్, కాంక్రీట్ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టేలా కృషి చేసిన తమ అభిమాన నాయకుడు శ్రీ మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చేత్ల సూరి, సి. రవి, సి. లచ్చన్న, సి.వై. రాజు, శ్రీశైలం, లక్ష్మణ్, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, పప్పు, సుమిత్, వెంకటేష్, దేవా, అఫ్జల్, అక్రమ్, కొండల్ రెడ్డి, జ్యోతి, నిత్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైటెన్షన్ రోడ్డుకు సమీపంలోని సిటిజన్ కాలనీలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యతో పాటు రోడ్డు నంబర్లు 10, 11 మరియు ఇతర అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం అవసరంపై ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ తనిఖీలో ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షుడు కేవీ ప్రసన్న కుమార్, ఏ. భిక్షపతి రెడ్డి, నోయెల్ నోగ్విరో, పవన్, విక్కీ, డి. నీలావాణి, బి. ప్రకాశం, కిషోర్, అనసూయ, మణికంఠ, సాయి శర్మతో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ సుజయ్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ మహేష్, ఏఈ రావళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విఘ్నేష్, హరి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

## - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపు

**చేవెళ్ల, జూన్ 18 (ప్రజా జ్యోతి):** ఈ నెల 25న చేవెళ్లలో నిర్వహించనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను విజయవంతం చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలే కీలకమని అన్నారు. కేటీఆర్ సభకు నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలను తరలించి విజయవంతం చేయాలని సూచించారు. సభ ఏర్పాట్లు, నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు పాల్గొనేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమళ్ల ఆంజనేయులు, నాగేందర్ గౌడ్, రాంబాబు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, దూత మల్లేష్, చందు, శేరి శివారెడ్డి, దండు సత్తి, తల్లారి యాదయ్య, బేగరి అనిల్, వాసు, మల్లారెడ్డి, గోనె కరుణాకర్



రెడ్డి, ఊరడి నర్సింలు, వంగ శ్రీధర్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, ఆసిఫ్, వెంకటేష్, పాండు, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## జీతాల కోసం ఉద్యోగుల ఆందోళన.. యాజమాన్యం-మేనేజర్ మధ్య ఆరోపణలు



**అల్వాల్, జూన్ 18:** ప్రజా జ్యోతి అల్వాల్‌లోని మీనా ఆసుపత్రి ఎదుట కొందరు ఉద్యోగులు గురువారం ఆందోళనకు దిగారు. గత కొన్ని నెలలుగా తమకు జీతాలు చెల్లించడం లేదని ఆరోపిస్తూ ఆసుపత్రి మేనేజర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలను ఆసుపత్రి యాజమాన్యం ఖండించింది. తమ అనుమతి లేకుండానే కొందరిని ఉద్యోగాల్లో చేర్చుకున్న మేనేజర్, ఆసుపత్రి ప్రతిష్ఠను దెబ్బతీయడానికి మరియు యాజమాన్యాన్ని బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఉద్యోగుల నియామక ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని, దీనిపై పూర్తి వివరాలు పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, మేనేజర్-యాజమాన్యం మధ్య పరస్పర ఆరోపణలతో అసలు బాధితులైన ఉద్యోగులు తీవ్ర అయోమయంలో పడ్డారు. నెలల తరబడి పనిచేసిన తమకు జీతాలు ఎవరు చెల్లిస్తారనే ప్రశ్న వారిని వేధిస్తోంది. యాజమాన్యం అనుమతి లేకుండా ఉద్యోగాల్లో చేర్చినట్లయితే మేనేజర్ బాధ్యత వహిస్తాడా? లేక వారి సేవలను వినియోగించుకున్న ఆసుపత్రి యాజమాన్యమే జీతాలు చెల్లిస్తుందా? అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగుల సమస్యను పరిష్కరించి, బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. ఈ వివాదానికి సంబంధించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలి

**- ఫలు మార్లు విన్నవించిన పట్టించుకోని విద్యుత్ అధికారులులి**



**తలకొండపల్లి జూన్18 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ సబ్ స్టేషను పరిధిలో గల పక్కన ఉన్న 100ఎజ ట్రాన్సఫర్ షాట్ సర్క్యూట్‌కు బలై ముగజీవి బలి అయింది.ఇప్పటికీ పలుమార్లు సమాచారం ఇచ్చిన విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం పట్ల పడమటి తాండ సర్పంచ్ వడ్త్యావత్ శంకర్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.విద్యుత్ షాట్ సర్క్యూట్ కు సంగాయిపల్లి తాండకు చెందిన వల్య నాయక్ యొక్క మేక చనిపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన మేక విలువ 10 నుండి 15 వేల రుపాయల వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై రైతులు మండిపడ్డారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల సాకారం

కాశీంబౌలి, అర్కతలలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం భీమ్ భరత్





**మొయినాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి గ్రామం, నవాబ్‌పేట్ మండలంలోని అర్కతల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షానే నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని చెప్పారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం లభిస్తోందని, ఇది సామాజిక అభివృద్ధికి కీలకమని ఆయన అన్నారు. పేదల కోసం దేవుడిలా నిలబడి ఇళ్ల మంజూరుకు కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, బి-బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, విఠల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వము విశేష కృషి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మదీనాగూడ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్న పాఠ్య పుస్తకాలు,నూతన స్కూల్ యూనిఫామ్ లు డివిజన్ మరియు స్థానిక నాయకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని,ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన,ఆధునిక తరగతి గదుల నిర్మాణం,డిజిటల్ విద్యా వనరుల అందుబాటు,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా పలు సంస్కరణలు చేపడుతోందని అన్నారు. బలమైన ప్రభుత్వ పాఠశాలలు -- బంగారు తెలంగాణకు పునాది అనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తోందని,ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే సమాన అవకాశాలతో కూడిన సమాజ నిర్మాణానికి తొలి అడుగు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్,శేఖర్ ముదిరాజ్,పరదాల ప్రధానఉపాధ్యాయులు సుభాష్,యూసుఫ్, చిన్న,దేవరాజ్,ఇస్మాయిల్,యాదయ్య,అనిల్ కుమార్,శంకర్,అంజయ్య,భిక్షపతి,కోటప్ప, లక్ష్మణ్,సుధాకర్,నందూ,దొంతి రాజు,వల్లి,దొంతి శ్రీను,దేవానంద్,వీరేందర్,కంది పెంటయ్య,హనీఫ్,మహిళలు భీమమ్మ తదితరులు పాల్గొన్నారు..

# నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభం హర్షనీయం

**సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్**



**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభం హర్షించదగ్గ శుభ పరిణామం అని సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ చెప్పారు. మంతన్ గౌరెల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. నూతన భవనంతో ప్రజలందరికీ పరిపాలన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మెరుగైన పాలన సౌలభ్యం కోసం నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నూతన భవనంతో గ్రామం మరింత అభివృద్ధి చెందేలా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని చెప్పారు. గ్రామాభివృద్ధికి చెందిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాట శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఎంపీడీవో రాధా రాణి, సెక్రటరీ ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన అంగన్వాడి బడిబాట

అంగన్వాడీల సేవలు వినియోగించుకోవాలి

చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీల దోహదం



యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదును మరింత పెంచడానికి అంగన్వాడి కేంద్రాలు అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సూపర్వైజర్ తులసి చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నానక్ నగర్లో మన ఊరు మన అంగన్వాడీలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న సేవల్ని తల్లులకు వివరించారు. రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీలకు పంపించాలని ప్రోత్సహించారు. అంగన్వాడీల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతోపాటు బలవర్ధకమైన పౌష్టికాహారం అందుతుందని చెప్పారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల హెచ్ఎం, టీచర్లు, ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# వర్షాలు సంవృద్ధిగా కురవాలని వన దేవతకు ఆదివాసుల పూజలు

**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలి.. డీఈవో ప్రశాంత్ రెడ్డి

**చిగురుమామిడి :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట గదులను, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, పాఠ్యపుస్తకాలు, నోట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, సరిత, భాషబత్తిని ఓదెలు కుమార్, తిరుపతి, వేణు, సూర్య ప్రకాష్, పవన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 20 తర్వాత వానలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20-21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2-3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

# తిరుమలలో మా ఇంటి బంగారం టీమ్

**తిరుమల :** స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

# సాయికృష్ణ ఘటనకు జనసేనకు సంబంధం లేదు

**విజయవాడ :** కృష్ణలంకకు చెందిన గాదే సాయికృష్ణ విషయములో జరిగిన సంఘటనకు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధమూ లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు స్పష్టం చేసారు. ఈ విషయంపై వైఎస్ఆర్సిపి కావాలనే రాజకీయం చేస్తుంది. రాష్ట్రంలో ఏది జరిగిన అది పవన్ కళ్యాణ్ గారికి మరియు జనసేన పార్టీకి ఆపాదించి మాట్లాడటం మరియు కులం పేరుతో నీచ రాజకీయాలు చేయడం వైసిపి మానుకోవాలి.

# శ్రీనివాస మండపం ప్రాంతంలో అభివృద్ధి పనుల సందడి



**అల్వాల్, జూన్ 18 ప్రజా జ్యోతి** అల్వాల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీనివాస మండపం పరిసరాల్లో రూ.14 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ బెడ్, కాంక్రీట్ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టేలా కృషి చేసిన తమ అభిమాన నాయకుడు శ్రీ మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చేత్ల సూరి, సి. రవి, సి. లచ్చన్న, సి.వై. రాజు, శ్రీశైలం, లక్ష్మణ్, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, పప్పు, సుమిత్, వెంకటేష్, దేవా, అఫ్జల్, అక్రమ్, కొండల్ రెడ్డి, జ్యోతి, నిత్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైటెన్షన్ రోడ్డుకు సమీపంలోని సిటిజన్ కాలనీలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యతో పాటు రోడ్డు నంబర్లు 10, 11 మరియు ఇతర అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం అవసరంపై ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ తనిఖీలో ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షుడు కేవీ ప్రసన్న కుమార్, ఏ. భిక్షపతి రెడ్డి, నోయెల్ నోగ్విరో, పవన్, విక్కీ, డి. నీలావాణి, బి. ప్రకాశం, కిషోర్, అనసూయ, మణికంఠ, సాయి శర్మతో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మేనేజర్ సుజయ్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ మహేష్, ఏఈ రావళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విఘ్నేష్, హరి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# గంజాయి డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసిన ఎస్టిఎఫ్ సీఐ నాగరాజు టీం



**శేరిలింగంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి):** గండిపేట కిస్మత్పురా రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డి టీం సిఐ నాగరాజు సిబ్బంది కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కారులో ముగ్గురుఉన్న వ్యక్తులను ఆపి తనిఖీలు నిర్వహించారు. నిందితుల వద్ద తనిఖీ చేయక ఒక గ్రామ్ ఎండిఎంఎ, 730 గ్రాముల గంజాయి, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు ఖరీదైన కారణం కూడా సీజ్ చేశారు. ముగ్గురు నిందితుల్లో గోబేరు వెంకట చైతన్య, కె సాయి అరుణ్, కె హేమంత్ రెడ్డి అనే ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరిపై పోలీస్ స్టేషన్లలో గతంలో ఒక్కొక్కరిపై మూడు నుంచి నాలుగు కేసులు ఉన్నాయి. వీరు తరచూ బెంగుళూరు నుంచి ఒరిస్సా నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని డ్రగ్సను తీసుకువచ్చి అమ్మకాలు జరుపుతూ లాభాలు గడిస్తున్నారు. పలుమార్లు వీర్ని అరెస్ట్ చేసినా కూడా వీరిలో మార్పు రాకపోగా తిరిగి గంజాయి అమ్మకాలు డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టిఎఫ్ డి టీం ఎక్సైజ్ పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. నిందితులను గంజాయిని డ్రగ్స్ను కారును గండిపేట ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

# శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో

పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** పఠాన్చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ విలేజ్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివపంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్టా మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ మహోత్సవంలో జూబ్లీ హిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,పలువురు సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ యాగశాలలో ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించిన అనంతరం శివపంచాయతన మూర్తులను, నవగ్రహ విగ్రహాలను వైభవంగా ప్రతిష్టించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సద్భావనను పెంపొందిస్తాయన్నారు. ఆలయ నిర్మాణానికి, ప్రతిష్టా మహోత్సవానికి కృషి చేసిన.. కొల్లూరు సత్తయ్య ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఛైర్మెన్ కొల్లూరు సత్తయ్య, మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, పెరుగు ఐలేష్ యాదవ్, సీపీ రెడ్డి, మాజీ ఆయాకట్టు ఛైర్మెన్ నర్సింలు, కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ బుచ్చి రెడ్డి, కొల్లూరు శ్రీను,పద్మారావు, రవీంద్ర చారీ,రాగం దేవేందర్ యాదవ్,శ్రీపాల్ రెడ్డి,మెట్టు కళ్యాణ్ యాదవ్,అఫ్జల్ ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.